# మల్లెమొగ్గల గొడుగు

## అంటరానోళ్ళ ఆత్మకథలు

# జాతంటే యాంది?

**నేనూ ఇస్రాయేలు బావా బయలికి బొయ్యి సింతతోపుల గుండా వొస్తావున్నం. వొస్తావుంటే "సిన్న కత్తి పెద్ద కత్తి నాదేనయా! సిందులేసే ఈరబావు నేనేనయా!" అంటూ సిటికెలేసి పాడతా ఎదురుబడినాడు మావూరి మాదిగదాసుడు.**

"దండాలు దాసన్నా! యాంది బో చతురంగ బాడుతుండవే తత్తవాలు" అని పలకరించేలకి ముసి ముసి నవ్వులు నవ్వతా వుండాడు మా దాసన్న.

"యాంది సుదయ్యా! పట్నపోడివి. ఈ దెయ్యా ల్నెక్కేవోడితో తిరగతుండవే" అంటా మా బావ యీపున దబేలున సరిసిందు దాసన్న. ఇంగ ఆ దెబ్బకు మా ఇస్రాయేలు బావ "యాందిరా! నీయక్క, పొద్దన్నే కల్లుదాగి వొస్తుండవా? గూబ బగలుద్ది కొడకా! నాతో పెట్టుకోమాక. యిరగదీస్తా నాయాలా" అని తిట్టుకుంటా వున్నాడు.

"రేయ్! యిశ్రాయేలా! యింగ మూసుకో గానీ, సుదయ్యని దీసుకోని తాటిసెట్లకాడికి బోదం గానీ రారా!"

అని మా యిద్దర్నీ యెంటబెట్టుకోని తాటితోపుల కాడికి తీసకబొయ్యిండు. యింగ ముగ్గురం గలిసి నల్లబుంగ నిండ కల్లు దెచ్చుకోని సల్లంగ తాగడానికి కూకున్నం. ఇంగ నాకో మట్టి పిడతలో కల్లుబోసి తాగమనిచ్చినాడు దాసన్న. నల్లపిడత మీంచి తెల్లంగ కల్లుపొంగి కమ్మంగ వోసన గొడతా వుండది. ఎన్నెల మాదిరి నురుగు బుసబుసమంటా తేల్తావుంది.

మా యిస్రాయేలు బావ కుండ మూతికి కరుసుకోని గుడ్డెలుగు మాదిరి గుటగుటా తాగతా వుంటే మీసాలకి అంటుకున్న కల్లు నురగ ఎండకి మెరస్తా వుండి ఎండికుచ్చు మాదిరి కానొస్తావుండది. యింగ మా యిస్రాయేలు గుండికాయ మునిగిందాక బిర్రున తాగి ముంద దాసన్న కిచ్చినాడు. ఇంగ దాసన్న గూడ బుంగెత్తుకోని లొటలొటా తాగతా నా తట్టు సూస్తా నవ్వతా వుండాడు.

"యాంది సుదయ్యా! తాగడంలే! యాందో కోడికునుకు దీస్తుండవే!" అన్నడు నన్ను.

"అదిగాదులే దాసన్నా! పరగడుపు గదూ! యావన్నా తింటే ఎట్టుంటదని సూస్తున్న" అనేతలికి

"వరే, వరే! అట్టయితే వుండు. యీడ దగ్గర్లోనే యానాదోళ్ళ యిళ్లుండాయి. ఆడకి బొయ్యి రూపాయికి ఉసిళ్ళు బెట్టిచ్చుకొస్తలే!" అని వున్నమానాన లేసిపోయినాడు.

యింగ మా బావ సుట్టెలిగిచ్చి నాలుగు దమ్ములు బీకి సుట్ట ఆర్పేటాలకి దాసన్న సిప్పెడు ఉసిళ్ళతో కుశాలగొచ్చి మా మద్దెన కూసున్నడు.

"ఇంగ దా సుదయ్య! ఉసిళ్ళు దింటా కల్లు దాగు. బో రుశిగుంటది" అని నాకు ఉచ్చాకం బుట్టించినాడు.

నాకు కల్లుమీన కంటె ఉసిళ్ళ గురించి తెల్సుకోవాలని మనసు పీకతా వుండది. ఇంగ గుప్పెడు ఉసిళ్ళు నోట్లో బోస్కుకోని నవలతా వుంటే నెయ్యి ముద్దలు నవిలినంత కమ్మంగుండాయి. "దాసన్నా!" అని పిలస్తా వుంటే నా తట్టు తిరిగి

"యాందయ్యా! ఉసిళ్ళు బాగలేవా?" అనన్నడు.

"అబ్బో! బో యిదిగ వున్నయ్యిగానీ దాసన్నా, ఈటిగురించి యినడమే గాని, యివరం దెలియదు. అదేందో జెప్పు" అనడిగిన.

"ఉసిళ్ళు ఎలుతురు పురుగులు కదా! ఎలుతురెంత సొచ్చంగ వుంటాదో ఉసిళ్ళు అట్టుంటయి. ఈటిల్ని యానాదోళ్ళు బడతరు. మిరగమొచ్చి మబ్బు ఏలిందంటే సినుకులు బడతయ్యి. ఇంగ దండిగ వోనలు కురిసేలకి మద్దిరాతిరి గానీ, తొలికోడి కూసేటాలకి గాని యానాదోళ్ళు పుట్టల కాడికొస్తరు. ఒకేల పుట్టలు గట్టిగుంటే కుంటలోంచి బుంగల్తో నీల్లు దెచ్చి బాగ తడుపుతరు. పిసికిన పిండి మాదిరి పుట్ట మెత్తంగుంటది. కర్రబెట్టి సిన్న కంత జేసి యాందో మందేస్తరు. యేసేరికి ఉసిళ్ళు పిగిలి ఉక్కకు తట్టుకోలేక లోన్నుంచి రొయ్యిమంటా బయటకొస్తయ్యి.

ఇంగ ఈల్లేం జేస్తరంటే పక్కన వొక గుంట దొవ్వుకుంటరు. దీపం ఎలిగించి పెద్ద బుంగ పెట్టుకుని గమ్మున కూకుంటరు. ఇంగ ఆ యెలుతురు జూసి బిరబిరమంటా ఓయమ్మ తిర్నాల మాదిరిగా లచ్చిలు లచ్చిలు ఉసుళ్ళు పైకొస్తయి. అయన్నీ బుంగలోకొచ్చి పడతయ్యి. అయ్యి దెచ్చి వాల్ల ఆడోల్లకిచ్చి ఈల్లు సారాయి బోరాయి తాగను బొయ్యేది. ఉసిళ్లని కుండ బొచ్చెల్లో యేసి ఏపి చేటల్లో బోసి సెరుగుతరు. రెక్కలు గిక్కలు బొయ్యి లచ్చినంగ తయారవతయ్యి. ఇంగ బుట్టలకి బోసుకోని మన గూడేలకొచ్చి అమ్ముకోని బతుకుతరు. యానాదోల్ల ఆడోళ్ళే జేస్తరీ పనులు. మానిక రాగులు గానీ, సద్దలు గానీ ఇస్తే అద్దలతో, సోలలతో కలిసి బోస్తరు. గింజలు లేకుంటే సంగటి ముద్దలు బెట్టిచ్చుకుంటరు. ఈ ఉసిళ్లు మనోళ్ళూ, యానాదోల్లే తింటరు సుదయ్యా!" అని జెప్పినాడు.

"సరేగానీ దాసన్నా! ఒకేల పుట్టల్లో ఉసిళ్ళు గాకుండా పాములుంటే యేం జేస్తరు?"

"యానాదోడికి పాము, మాదిగోడికి గొడ్డు దొరి

**—ఎండ్లూరి సుధాకర్**

కిందంటే పండగ గదంటయ్యా! యానాదోడి కంటికి తాసుపాము కనిపిచ్చిందంటే గడగడ వొనికిపోద్ది. అన్ని నూసిందంటే సొలు వడగ యిప్పను మరసిపోద్ది. అది వుట్టలోకి గానీ, బండలోకి గానీ దూరతా వుంటే,

"రాయే, గుడి సేటిదానా!" అని వంగల కర్ర బెట్టి కెలికి ఆవంతనే పైకెగదోసి ఒడిసి తలబట్టుకుంటే ఎంత లావు తాసుపామైనా యానాదోడి సేతిలో పొట్లకాయ మాదిరి ఏలాడత వుండాల. అదీ! యానాదోడి యిఝంటే! యాందదీ? నాగలోకమంటరే! యాడుండది? మన కాళ్ళకింద న్నమ్ముకున్నం గానీ ఎవురి పొట్టలన్నా గొట్టినమా? రేయ్, యినయేలా! నువ్వు జెప్పరా? నీకు దెలియదంట్రా, మనోల్లని ఎంత ఈనంగా జూసింట్రో?" అని బుజం బట్టి వూపేవరకి మా బావ నోరు తెరిసి అన్నడు.

"ఒరే దాసుగా! తాలుకోరా, అయ్యి గవనానికొస్తే పేగులు సుర్రుమంటయ్యి"

అని ఆరిపోయిన సుట్ట దీసి ఎర్రంగ ఎలిగించుకోని తుపుక్కున వుమ్మేసి యిట్టంటున్నడు.

"మనమెంత కష్టపడి పన్జేసినా పొద్దుగూకులు శాకిరిజేసినా మనకి డబ్బులతో నీళ్ళిచ్చేవోళ్ళు. దోసిలివడితే పైనుంచి అన్నం బెట్టేవోళ్ళు. అసలు ఆ వూజారులు బెట్టింట్రు వుందు. ఇప్పుడు సీము కారతా వుంటే సీ! సీ! అటుండరు.


మాదిగోల్లని లే! యానాదోల్లని లే! ఎవుర్నీ పైల్లేకి రానియ్యడంల్లా! కానీ, మనోడు పైకొస్తే ఏం జరుగుతాది? మనకంటే జాతి తక్కువోడు అనుకుండేవోళ్ళే. మనోళ్ళని గుడికి రానిచ్చిన్రా? బడికి రానిచ్చిన్రా? మడికి రానిచ్చిన్రా? యియ్యాల 'తక్కువ జాతోల్లని' మనల్ని యిమర్శిస్తుండలే?

జాతంటే యాందో జెప్పమనండి ఎవుర్నైనా? ఎవురికీ దెలియదు. జాతంటే ఆడామగా రొండేగానీ ఈ జాతులన్నీ తీనే లేవు. ఈ కులాలు గిలాలూ ఏముండవు. తెలివిగల్లోడు ఈ వుత్తకాలు సదివే కన్నా వురుగుల్ని జదివి గ్యానము దెచ్చుకోవాల!

యేమి? బేపనోన్ని గోస్తే పాలు, మాదిగోన్ని గోస్తే నీళ్ళు వొస్తయ్యా?

జాతి జాతి అంటుండరే నా ముంగల జాతి యాడుండది? ఇపుడు కల్లు దాగితిమి. యామైంది? కడువులోకి బొయ్యింది. రేపు మనం బొయ్యేది యాడకి? ఆ కాట్లోకే గదూ!"

లేదూ! అడ్డే గదూ పాములుండేది. ఆ దారి యానాదోడికి కాకుంటే యింగెవురికి దెలుసు? యీ పంతుళ్ళు కతలు జెవుతరే? ఉచ్చవాలకి




వల్లంగ వందిళ్ళల్లో కూకునేది గాదు. పామును బట్టమను. పట్టుబంచెలు తడిసిపోవాల!

ఎలుకల్ని దింటరని యానాదోల్లనీ, గాడిదల్ని దింటరని ఎరికలోల్లనీ, గొడ్డుని దింటరని మాదిగోల్లనీ అసింట బొండని అనయ్యెంచుకున్నరే ఈ పెద్ద కులపోల్లు. యాం జేసిను ఈల్లు?

మనం ఎవురి కొంప కొల్లేరు జేసినం? మట్టి మా ముంగర ఇస్రాయేలు బావ తూ! తూ!! అంటూ లేచి బుంగనెత్తి నేలమీన యిస్పిరి నూకి సుట్టెలిగిచ్చుకోటానికి గావాల కొత్త అగ్గిపుల్ల బగ్గుమనిపించినాడు.